# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023

SANGAREDDY

పేజీలు : 12
PAGES




మెదక్‌లో బీసీబంధు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా

తెలంగాణ పథకాలు

## దేశానికే ఆదర్శం

- పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ లబ్ధి
- పట్టణాలకు దీటుగా పల్లెల్లో సౌకర్యాలు
- అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి చేరికలు
- కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ
- హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్
- బీఆర్‌ఎస్‌లో చేరిన కంది మండలం బేగంపేట కాంగ్రెస్ నాయకులు

3



రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న బేగంపేట సర్పంచ్ రాజేందర్‌నాయక్, వార్డు సభ్యులు, ఇతర నాయకులు

# కులవృత్తులకు ఆర్థిక భరోసా

- ‘బీసీబంధు’ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- అన్ని రంగాలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యం
- ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- వందశాతం రాయితీతో రూ.లక్ష సాయం
- యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదగాలి
- కలెక్టర్ రాజర్షి షా
- కలెక్టరేట్‌లో లబ్ధిదారులకు మూడో విడుత బీసీబంధు చెక్కుల పంపిణీ

8

**బీసీల సంక్షేమానికి** ప్రభుత్వం కట్టుబడి ఉందని, కులవృత్తులకు పూర్వవైభవం తెచ్చేందుకే సీఎం కేసీఆర్ ‘బీసీబంధు’ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ కలెక్టరేట్‌లో నియోజకవర్గంలోని 300 మంది లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులను కలెక్టర్ రాజర్షిషాతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలిచామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష సాయంతో కులవృత్తుల యూనిట్లను స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

-మెదక్ (నమస్తే తెలంగాణ), అక్టోబర్ 1



రామాయంపేట పట్టణం వ్యూ

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్..!

- మెదక్ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పార్టీకి రాజీనామా
- గందరగోళంలో నాయకులు, కార్యకర్తలు
- మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో ఎవరికి వారే
- ప్రతి నియోజకవర్గంలో నలుగురు లీడర్లు
- మెదక్ కాంగ్రెస్‌లో మైనంపల్లి చిచ్చు..!

నిపుణ IVలో..



కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

# కల సాకారం

## మెదక్ జిల్లాకు మరో రెవెన్యూ డివిజన్



ప్రారంభానికి సిద్ధమైన రామాయంపేట రెవెన్యూ కార్యాలయం

**రామాయంపేట, నిజాంపేట, చిన్నశంకరంపేట, నార్సింగి** మండలాలు కలిపి మెదక్ జిల్లాలో కొత్తగా రామాయంపేట రెవెన్యూ డివిజన్ అందుబాటులోకి రానున్నది. ఆగస్టు నెలలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన శంఖారావ సభలో రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించగా, 24 గంటల్లోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో డివిజన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారించింది. ఇప్పటికే ఆర్డీవో, పీఆర్ కార్యాలయాలు, డిగ్రీ కళాశాల, సీసీ రోడ్లు, లైటింగ్, డివైడర్‌ను అధికారులు సిద్ధం చేయగా, నేడు ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. మంత్రి రాక సందర్భంగా పట్టణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఎన్నో ఏండ్ల కల నెరవేరుతుండడంతో ప్రజలతో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా పర్యవేక్షణలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

- మెదక్, (నమస్తేతెలంగాణ)/రామాయంపేట, అక్టోబర్ 1

- నాలుగు మండలాలతో కలిపి రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- నేడు వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన పట్టణం
- వేడుకలు జరుపుకొనేందుకు సిద్ధమైన బీఆర్‌ఎస్ శ్రేణులు
- ఫలించిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషి
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మధ్యపేజీల్లో..


